ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 343 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శుక్రవారం 21 మార్చి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

నిరుద్యోగులను మోసం చేసినందుకే బీఆర్ఎస్ ఓటమి

కారుణ్యనియామకాలపై గతంలో నిర్లక్ష్యం చేశారు
జాబ్ క్యాలెండర్‌తో పాటు.. కారుణ్య నియామకాలు
మిస్ వరల్డ్ పోటీలతో హైదరాబాద్‌కు పేరుతో పాటు బిజినెస్
బిల్డ్ నౌ పోర్టల్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్

హైదరాబాద్, మార్చి 20 (ప్రభాత ఉదయం): సీఎం పదవి చేపట్టడం కన్నా.. జడ్పీటీసీగా గెలిచినప్పుడే ఎక్కువ ఆనందం కలిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మొదటిసారిగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన 'ప్రజాపాలనలో కొలువుల పండగ' కార్యక్రమంలో ఆయన పాల్గొని 'బిల్డ్ నౌ పోర్టల్'ను ప్రారంభించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక శాఖల్లో కారుణ్య నియామకాలకు సంబంధించి 922 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ...కారుణ్య నియామకాలు క్రమం తప్పకుండా చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. కారుణ్య నియామకాలు మీ హక్కు. గత ప్రభుత్వం కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం వల్ల మీరు పదేళ్లు నష్టపోయారు. జాబ్ క్యాలెండర్‌తో పాటుగా కారుణ్య నియామకాలు కూడా ఇవ్వాల్సిందే. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిది. స్వరాష్ట్రం వచ్చినా నిరుద్యోగుల కల నెరవేరలేదు. పేదలు, బడుగుబలహీన వర్గాలవారే పోటీ పరీక్షలకు సిద్ధమవుతారు. నిరుద్యోగుల బాధలను ప్రజా ప్రభుత్వం గుర్తించింది. అందుకే ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చాం అని వివరించారు. నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే భారాస ఓడిపోయింది. మాకు ఉద్యోగాలు ఇవ్వని మీకు ఉద్యోగాలు ఎందుకని నిరుద్యోగులు భారాసను ఓడించారు. కారుణ్య నియామకాలపై మాట్లాడే హక్కు భారాసకు లేదన్నారు. నిరుద్యోగుల బాధలు నాకు తెలుసు. ఉద్యోగ ఖాళీలను పెండింగ్ పెట్టొద్దని ఆదేశాలిచ్చా. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలోనే ఫలితాలు ఇచ్చాం. 30, 40 రోజుల్లో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తాం. ఉద్యోగాలు ఇచ్చినా ..మిగతా 2లో

చిరంజీవికి యూకె పార్లమెంట్ సన్మానం

లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ పుస్కారం అందచేత
చిరుకు తమ్ముడిగా పుట్టినందుకు గర్విస్తున్నా
అన్నయ్యకు అభినందనలు తెలిపిని పవన్ కళ్యాణ్

హైదరాబాద్, మార్చి 20 (ప్రభాత ఉదయం): ప్రముఖ నటుడు చిరంజీవిని హౌస్ ఆఫ్ కామన్స్ యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించారు. లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారాన్ని ఆయనకు ప్రదానం చేశారు. నాలుగున్నర దశాబ్దాలుగా సినిమాల ద్వారా కళారంగానికి, సమాజానికి చేసిన సేవలకుగానూ చిరంజీవికి ఈ గౌరవం దక్కింది. యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందు మిశ్రా ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. పార్లమెంట్ సభ్యులు సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్‌మాన్ తదితరులు పాల్గొన్నారు. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు వైరల్ అవుతున్నాయి. గతేడాది.. చిరంజీవికి గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు, ఏయన్నార్ జాతీయ పురస్కారం, ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ (ఐఫా)- 'అవుట్ స్టాండింగ్ అఛీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా' గౌరవం దక్కిన సంగతి తెలిసిందే. 156 సినిమాలు, 537 పాటలు, 24 వేల స్టెప్పులతో ప్రేక్షకులను విశేషంగా అలరించినందుకు ఆయన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నారు. అక్కినేని నాగేశ్వరరావు ..మిగతా 2లో

మిస్ వరల్డ్ 2025 పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యం

మే 7 నుండి 31వ తేదీ వరకు పోటీలు
తెలంగాణ ఖ్యాతి.. పర్యాటకానికి మహర్దశ
ప్రీ ఈవెంట్ వేడుకల్లో మంత్రి జూపల్లి వెల్లడి

హైదరాబాద్, మార్చి 20 (ప్రభాత ఉదయం): హైదరాబాద్ మిస్ వరల్డ్ 2025 పోటీలకు ఆతిథ్యమిచ్చేందుకు సిద్ధమవుతోంది. మే 7 నుండి 31వ తేదీ వరకు జరగనున్న ఈ అంతర్జాతీయ అందాల పోటీల్లో సుమారు 140 దేశాలకు చెందిన అందాల భామలు పాల్గొనబోతున్నారు. తెలంగాణను అంతర్జాతీయంగా గుర్తింపును తెచ్చే ఈ వేదిక, రాష్ట్ర పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయనుంది. ఈ పోటీల సందర్భంగా, మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే అందాల భామలు మే నెలలో తెలంగాణలోని పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించనున్నారు. తెలంగాణ సంస్కృతి, వారసత్వ సంపద, అభివృద్ధిని వీరు ప్రపంచానికి తెలియజేయనున్నారు. మిస్ వరల్డ్ పోటీలపై మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ..మిగతా 2లో

ఛత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్లో 22 మంది మావోల హతం

నక్సల్స్ ముక్త భారత్‌లో పెద్ద విజయమన్న అమిత్ షా

న్యూఢిల్లీ, మార్చి 20 (ప్రభాత ఉదయం): ఛత్తీస్‌గఢ్‌లోజరిగిన కాల్పుల్లో (22 మావోయిస్టులు మృతి చెందారు. దీంతో మావోలకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవలి ఎన్‌కౌంటర్ల లో పదుల సంఖ్యలో మావోలు హతమవుతున్నారు. ఈ ఘటనపై కేంద్రమంత్రి అమిత్ షా స్పందించారు. భారత్‌ను నక్సల్ రహిత దేశంగా మార్చేందుకు చేపట్టిన ఆపరేషన్‌లో ఇది మరో పెద్ద విజయమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నక్సల్కెట్ల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తోందని పేర్కొన్నారు. అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తున్నా కొందరు నక్సల్కెట్లు- లొంగిపోవడం లేదు. అలాంటి వారి పట్ల మోదీ సర్కార్ కఠిన వైఖరి అవలంబి స్తోంది. మన సైనికులు 'నక్సల్ ..మిగతా 2లో

నేటి నుంచి టెన్త్ పరీక్షలు

ఉదయం 9.30 నుంచి ప్రారంభం.. 5 నిముషాల గ్రేస్ పీరియడ్ ప్రకటన

హైదరాబాద్, మార్చి 20 (ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శుక్రవారం మార్చి 21నుంచి ప్రారంభంకానున్నాయి. మార్చి 21న ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షల మాదిరి పదో తరగతి పరీక్షలకు కూడా ఐదు నిమిషాలు గ్రేస్-టైం ఇస్తున్నట్లు- విద్యాశాఖ ప్రకటించింది. అంటే ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభంకానుండగా.. 9:35 వరకు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తామని, ఆ తర్వాత వచ్చే విద్యార్థులను మాత్రం ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు తెలిపారు. ఇప్పటికే హాల్‌టికెట్లు విడుదల చేశామని, విద్యార్థులు వెబ్‌సైట్ నుంచి నేరుగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,650 సెంటర్లను ఏర్పాటు- చేశారు. మొత్తం 5, 09,403 మంది విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయబోతున్నట్టు- తెలిపారు. కాంపోజిట్ పేపర్లకు పరీక్షరాసేవారికి మాత్రం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:50 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామరి తెలిపారు. ఈ ఏడాది తొలిసారిగా పదో తరగతి విద్యార్థులకు 24 పేజీల బుక్‌లెట్‌ను ఇస్తున్నారు. విద్యార్థులు ..మిగతా 2లో

అధికారం పోయినా ప్రజల్లో అభిమానం పోలేదు

విషప్రచారంతోనే బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది
అభివృద్ధి పనుల ముందు విషప్రచారమే గెలిచింది
ప్రజల పక్షాన కొట్లాడుతున్న కార్యకర్తలు వీరులు
సూర్యాపేట సభలో కెటిఆర్ ప్రసంగం

సూర్యాపేట, మార్చి 20 (ప్రభాత ఉదయం): ఓ సింగర్ చెప్పినట్లుగా...అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమికి అసూయ, ద్వేషం, ఆశ కారణమైనట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మూడింటి వల్లే బీఆర్ఎస్ పార్టీ అనుకున్నన్ని సీట్లు సాధించలేక ..మిగతా 2లో

బెట్టింగ్ యాప్స్‌లో కీలక పరిణామం

టాలీవుడ్ ప్రముఖులపై కేసు నమోదు.. రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్‌లపై కేసు

హైదరాబాద్, మార్చి 20 (ప్రభాత ఉదయం): బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ యాప్‌లను ప్రమోట్ చేసిన వారిలో ఉన్న ప్రముఖ నటీనటులపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. నటీనటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు సహా మొత్తం 25 మంది ఈ జాబితాలో ఉన్నారు. సినీ ప్రముఖుల జాబితాలో రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, ప్రణీత, నిధి అగర్వాల్ ఉన్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లలో అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, శ్రీముఖి, వర్షిణి సౌందరరాజన్, వాసంతి కృష్ణన్, శోభా శెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పండు, పద్మావతి, ఇమ్రాన్‌ఖాన్, విష్ణు ప్రియ, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, యాంకర్ శ్యామల, టేస్టీ తేజ, రీతూ చౌదరి, బండారు సుప్రీత ఉన్నారు. మియాపూర్ వాసి ..మిగతా 2లో

నిరుద్యోగులను మోసం చేసినందుకే
బిఆర్ఎస్ ఓటమి

మొదటి పేజీ తరువాయి...

ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదే సందర్భంలో విపక్షాల విమర్శలపై ధీటుగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, సీఎంపై ప్రజలు కోపంతో ఉన్నారని ప్రతిపక్షాలు చేస్తోన్న విమర్శలకు సీఎం రేవంత్ రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. నా మీద వ్యతిరేకత, కోపం ఉందని కొందరు అంటున్నారు.. రైతు రుణ మాఫీ చేసినందుకు నాపై కోపంగా ఉన్నారా..? మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినందుకు కోపంగా ఉన్నారా..? మహిళలను కోటిశ్వరులను చేసేందుకు ప్రయత్నం చేస్తున్నందుకు కోపంగా ఉన్నారా..? 59 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చినందుకు నాపై కోపంగా ఉన్నారా..? దేనికి ప్రజలు నాపై కోపంగా ఉంటారంటూ ప్రతిపక్షాలపై మండిపడ్డారు. అలాగే.. రేవంత్ రెడ్డికి పాలన మీద పట్టు రాలేదంటూ వస్తోన్న విమర్శలపైన ఆయన స్పందించారు. రేవంత్ రెడ్డికి పాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారు. రాజయ్యను కారణం లేకుండా మంత్రి పదవి నుంచి తొలగిస్తే పట్టు వచ్చినట్టా..? సచివాలయానికి రోజు వెళ్లకపోతే పట్టు- వచ్చినట్టా అని ప్రశ్నించారు. ఏమి తెలియకుండానే ఈ స్థాయికి వచ్చానంటారా..? నల్లమల్ల నుంచి వచ్చా.. మానవ మృగాలు ఎలా ఉంటాయో నాకు తెలియదా అని హాట్ కామెంట్స్ చేశారు. కాకపోతే సీఎం అనేటోడికి విజ్ఞత ఉండాలని.. అందుకే నేను విజ్ఞతతో ప్రవర్తిస్తున్నానని అన్నారు. అందుకే ఇవాళ సామాన్యుడు కూడా సెక్రటేరియట్‌కు వస్తున్నారన్నారు. నేను ఆదేశాలు ఇస్తే కేటీఆర్ ఈపులు పగొలగొట్టరా..? కోదండరామ్ ఇంటి తలుపులు పగలగొట్టినోళ్లు కేటీఆర్ ఇంటి తలుపులు పగలకొట్టడం ఎంతసేపు.. వాళ్లలాగే మేం అణిచివేయాలనుకుంటే ఎంతసేపు అని హాట్ కామెంట్స్ చేశారు. ఇకపోతే టిటిడి వ్యవహారంపైనా ఘాటు వ్యాఖ్యలు చేశారు. వారికి టిటిడి ఉంటే మనకు వైటిడి, భద్రాద్రి ఉందన్నారు. వాళ్లను బతిలాడి దర్శనం కోసం పాకులాడాలా అని అన్నారు. మకు ఇక్కడ శివాలయాలు తక్కువా అని అన్నారు. మిస్ ఇండియా పోటీలు నిర్వహిస్తే కెటిఆర్‌కు వచ్చిన నొప్పేందని అన్నారు. ఫార్ములా కేసులో కోట్లు కొల్లగొట్టిన నీకు నాపై మాట్లాడే అర్హత లేదన్నారు. మిస్ ఇండియా పోటీలతో 3వేల ఛానల్స్ వస్తున్నాయని, ఫుడ్ ఇండస్ట్రీకి పెద్ద పండగని అన్నారు. కెసిఆర్ మందు డోర్ డెలివరీ చేస్తే..నేను ఇసుక డెలివరీ చేస్తున్నా..జానారెడ్డి లాంటి వారిని అవమానించారు. సిఎం అయినంత మాత్రాన టెంపర్ మారదని రేవంత్ స్పష్టం చేశారు.

చిరంజీవికి
యూకె పార్లమెంట్ సన్మానం

మొదటి పేజీ తరువాయి...

శత వసంతాల వేడుకల్లో భాగంగా ఆ అవార్డును స్వీకరించారు. గతేడాదే.. దేశంలో రెండో అత్యున్నతమైన పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించిన విషయం తెలిసిందే. సినీ, సేవా రంగాల్లో విశేష కృషి చేసిన చిరంజీవికి జీవిత సాఫల్య పురస్కారం అందించింది. చిరుకు ఈ పురస్కారం రావడంపై పవన్‌కల్యాణ్ ఆనందం వ్యక్తంచేశారు. ఆయనకు తమ్ముడిగా పుట్టినందుకు గర్వంగా ఉందన్నారు. ఈ పురస్కారం చిరంజీవి కీర్తిని మరింత పెంచిందన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. సాధారణ మధ్యతరగతి ఎక్సైజ్ జ్ కానిస్టేబుల్ కుమారుడిగా జీవితం మొదలుపెట్టి.. స్వశక్తితో, కళామతల్లి దీవెనలతో మెగాస్టార్‌గా ఎదిగారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా అభిమానులను అలరిస్తున్నారు. ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్నారు. ఆయనకు తమ్ముడిగా పుట్టినందుకు ఎప్పుడూ గర్వంగా ఉంది. ఆయన్ని అన్నయ్యగా కంటే తండ్రి సమానుడిగా భావిస్తాను. నేను జీవితంలో ఏం చేయాలో తెలియక, అయోమయం లో ఉన్న పరిస్థితుల్లో నాకు మార్గం చూపించిన వ్యక్తి మా అన్నయ్య. నా జీవితానికి హీరో చిరంజీవి. తన సేవాగుణంతో ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు. తాను ఎదగడమే కాకుండా తన కుటుంబంతో పాటు మరెంతోమంది ఎదుగుదలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సాయం చేశారు ప్రతిభ ఉంటే ఎవరైనా ఏ రంగంలోనైనా రాణించవచ్చు అనడానికి ఉదాహరణగా నిలిచారు. చిరంజీవి సమాజానికి అందించిన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారం కూడా అందించింది. తనకు యూకే పార్లమెంట్ జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించిన వార్త నాకెంతో సంతోషాన్ని కలిగించింది. ఈసందర్భంగా చిరంజీవికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకొని మా అందరికీ మార్గదర్శిగా ఉండాలని కోరుకుంటు-న్నాను. ఆ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందుమిశ్రాకు ప్రత్యేక ధన్యవాదాలు' అని పవన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

బెట్టింగ్ యాప్స్‌లో కీలక పరిణామం

మొదటి పేజీ తరువాయి...

ప్రమోద్ శర్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దాదాపు 25 మందిపై సైబరాబాద్‌కి చెందిన మియాపుర్ పోలీసులు కేసు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసి యువతను చెడగొడుతున్నారని మియాపుర్‌కి చెందిన ప్రమోద్ శర్మ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ప్రమోషన్లను అరికట్టేందు కు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఫిర్యాదును స్వీకరించిన మియాపూర్ పోలీసులు.. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన ప్రముఖ తెలుగు నటులు రానా దగ్గుబాటితో పాటు మంచు లక్ష్మి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, ప్రణీత, శ్రీముఖి, రీతూ చౌదరి, యాంకర్ శ్యామల, అనన్య నాగళ్ల తదితరులపై కేసు నమోదు చేశారు.

బిజెపి అధ్యక్షుడు రాజ్ భూపాల్‌కు అభినందనలు వెలువ

శంషాబాద్, మార్చి 20(ప్రభాత ఉదయం) రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన పంతంగి రాజ్ భూపాల్ కు అభినందనలు వెలువల వస్తున్నాయి. రంగారెడ్డి జిల్లా రూరల్ విభాగం అధ్యక్షుడిగా నియమితులైన రాజ్ భూపాల్ ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని. రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మన్ను కలిసి హైదరాబాద్ తిరిగి వచ్చారు. గురువారం రంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ముఖ్య నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి బొకేలు అందజేశారు. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చేవెళ్ల శాసనసభ నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం. శంషాబాద్ పట్టణ బిజెపి నాయకుడు కొండ పరమేష్ గౌడ్ తన అనుచరులతో కలిసి వచ్చి రాజ్ భూపాల్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు శంషాబాద్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు దేవేందర్ పార్టీ నాయకులు . శీలం రవి. విజయ భాస్కర్ రెడ్డి తదితరులు ఆయనను కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

మిస్ వరల్డ్ 2025 పోటీలకు
హైదరాబాద్ ఆతిథ్యం

మొదటి పేజీ తరువాయి...

మిస్ వరల్డ్ పోటీని హైదరాబాద్‌లో నిర్వహించడం గర్వంగా ఉందన్నారు.ఈక్రమంలో బేగంపేట్ టూరిజం ప్లాజాలో గురువారం మిస్ వరల్డ్ పోటీలకు చెందిన ప్రీ ఈవెంట్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, టీ-జీటీడీసీ చైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, టూరిజం సెక్రటరీ స్మితా సబర్వాల్, మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈఓ జూలియా మోర్లీ, 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ పోటీలకు 140 దేశాల నుంచి అందాల భామలు వస్తారని తెలిపారు. ఇది మహిళా సాధికారతకు అద్దం పట్టే సంబరాలు అని, ప్రపంచ దేశాల నుంచి రాబోయే అతిథులకు తెలంగాణ సంస్కృతిని పరిచయం చేసేందుకు ఇదొక గొప్ప అవకాశం అని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్ ఇప్పటికే ధనిక నగరాల్లో ఒకటిగా పేరు తెచ్చుకుంది, ఈ పోటీలతో అంతర్జాతీయంగా మరింత గుర్తింపు పెరుగుతుందని అన్నారు. తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ప్రపంచ వేదికపై తక్కువగా ప్రాచుర్యం పొందింది. కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్‌తో మిస్ వరల్డ్ 2025 పోటీలను హైదరాబాద్‌లో నిర్వహించేందుకు అవకాశం లభించింది. ఇది రాష్ట్రం యొక్క బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకు సహాయపడనుంది. కొంతమంది ఈ ఈవెంట్‌ను రాజకీయ కోణంలో చూస్తున్నా, ఇలాంటి అంతర్జాతీయ వేడుకలు రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు, తెలంగాణ సంపదను ప్రపంచానికి పరిచయం చేయడానికి ఉపయోగపడతాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ పోటీల్లో పాల్గొనే వారితో పాటు వేలాది మంది దేశ విదేశాలకు చెందిన వారు తెలంగాణకు వస్తారని అన్నారు. ఈ వేదిక వల్ల నిరంతరంగా పర్యాటక రంగానికి సంబంధించి రాబడి పెరుగుతుందని తెలిపారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించగలమని అన్నారు. మిస్ వరల్డ్ పోటీలకు రూ.54

కోట్లు పెట్టు-బడి పెట్టామని చెప్పారు. అందులో సగమే ప్రభుత్వం కేటాయిస్తుందని..మరో సగం ప్రమోటర్‌ల నుంచి సేకరిస్తామని స్పష్టం చేశారు. ఇది చరిత్రాత్మక కార్యక్రమమని.. సంస్కృతి, సంప్రదాయాలకు తెలంగాణ నెలవు అని వ్యాఖ్యానించారు. మహిళల అంతః సౌందర్యాన్ని సెలబ్రేట్ చేయడం మిస్ వరల్డ్ పోటీ-ల ఉద్దేశమని అన్నారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర గొప్పదని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. తెలంగాణలో మహిళలకు అన్ని రంగాల్లో ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ప్రపంచానికి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆహారం, పర్యాటక అందాలను తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతాయని చెప్పుకొచ్చారు. సౌత్ కొరియా స్క్విడ్ గేమ్, బీటీ-ఎస్ బ్యాండ్ లాంటివి దేశ ఎకానమికి ఎంతో ఉపయోగపడ్డాయని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ పేరు ప్రఖ్యాతులతో పాటు- ఆర్థికంగానూ వృద్ధి సాధిస్తుందని భావిస్తున్నామని చెప్పారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, ప్రపంచ స్థాయి పెట్టు-బడులు ఆకర్షించేందుకు ఇది మంచి అవకాశమని తెలిపారు రాష్ట్ర ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. ఈ అందాల పోటీ-లను మహిళా సాధికారతకు ప్రతీకగా చూడాలని చెప్పారు. ప్రభుత్వాన్ని విమర్శించేందుకు, రాజకీయ కోణంలో ఈ పోటీలను చూడటం సరికాదని మంత్రి జూపల్లి కృష్ణారావు హితవు పలికారు. బేగంపేట్ టూరిజం ప్లాజాలో ఇవాళ జరిగిన ప్రీ ఈవెంట్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా పాల్గొని సందడి చేశారు. నమస్తే ఇండియా అంటూ 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా పలకరించింది. అతిథులు చాలా గొప్పగా స్వాగతం చెప్పారని అన్నారు. తన ప్రయాణంలో, తన హృదయంలో భారతదేశానికి చాలా ప్రాధాన్యత ఉందని తెలిపారు. భారత కల్చర్, ఆర్ట్స్ చాలా గొప్పగా ఉంటాయని వివరించారు. భారతదేశం చాలా ఇన్‌స్పైరింగ్ అని తెలిపారు. భారత్ విలువలను బోధిస్తుందని.. భిన్నత్వంలో ఏకత్వానికి ఎంతో గొప్ప భావన ఉందని చెప్పుకొచ్చారు. ఎన్నో భాషలు ఉన్నా అంత ఒక్కటిగా ఉండటం భారతదేశం స్ఫూర్తి అని తెలిపారు. మిస్ వరల్డ్ పోటీ-లు కూడా అంతే భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని చెప్పారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించడం మంచి అనుభూతిని ఇచ్చిందని క్రిస్టినా పిజ్కోవా పేర్కొన్నారు. తెలంగాణ త్రిలింగ దేశంగా ప్రాముఖ్యత కలిగిందని తెలంగాణ పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సభర్వాల్ తెలిపారు. ఈ ప్రాంతానికి 2500 ఏళ్ల చరిత్ర ఉందని ఉద్ఘాటించారు. రాష్ట్రం ఏర్పడిన 11 ఏళ్లలో ఎంతో వృద్ధి సాధించామని చెప్పారు. రామప్ప, వేయి స్థంభాల ఆలయం, చార్మినార్, గోల్కొండ కోట లాంటి ఎన్నో గొప్ప కట్టడాలు ఇక్కడ ఉన్నాయని అన్నారు. మే నెలలో జరుగనున్న మిస్ వరల్డ్ పోటీ-లను తెలంగాణ సంస్కృతి ప్రతిభింభించేలా నిర్వహించనున్నామని చెప్పారు. మెడికల్ టూరిజంలో తెలంగాణకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. సినిమా, ఆహార రంగాల్లో తెలంగాణకు పెట్టింది పేరని చెప్పారు. అత్యంత సురక్షిత పర్యాటక ప్రాంతం తెలంగాణ అని స్మితా సభర్వాల్ పేర్కొన్నారు.

అధికారం పోయినా
ప్రజల్లో అభిమానం పోలేదు

మొదటి పేజీ తరువాయి...

పోయిందని ఆ సింగర్ చెప్పారని కేటీఆర్ తెలిపారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ సభలో కేటీ-ఆర్ పాల్గొని ప్రసంగించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మెడికల్ కాలేజీలు, దామరచర్ల విద్యుత్ ప్లాంట్, యాదాద్రి ఆలయంతో పాటు- ఎన్నో ప్రాజెక్టులు నిర్మించాం కదా.. ఎందుకు ఓడిపోయామని ఓ సింగర్‌తో అంటే.. ఆయన ఇలా సమాధానం చెప్పారు. అసూయ అంటే అధికార పార్టీలోకి రాగానే ఎమ్మెల్యేలు కొత్త కారు, కొత్త ఇల్లు కట్టుకున్నాడని ప్రచారం చేశారు. ఇది వరకు అంగి లేకుండా తిరిగినట్టు- ఇవాళ కొంత మంది నాయకులు కొత్త అంగి వేసుకున్నట్టు అసూయ పడ్డారు. మరో వైపు ద్వేషం..ఈ రాష్ట్రాన్ని కుటుంబం కోసం తెచ్చినట్టు.. దొర పాలన అని ప్రజల్లో ద్వేషం నిండే విధంగా అగ్ర నాయకత్వంపై ప్రచారం చేశారు. ఇక ఆశ.. కేసీఆర్ పదివేలు ఇస్తుండు.. నేను పదిహేను వేలు వేస్తా.. ఇద్దరికీ పెన్షన్లు ఇస్తా అని ఆశ పెట్టిండు. ఎతుల వెంకట్ రెడ్డి, కోతుల ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశలు పెట్టి మోసం చేశారు. కాంగ్రెసోడు, బీజేపోడు అభివృద్ధి గురించి మాట్లాడలేదు. మెడికల్ కాలేజీ, ఎస్పీ ఆఫీసు గురించి మాట్లాడలేదు. కొత్త మండలాలు, కొత్త గ్రామ పంచాయతీల గురించి చెప్పలేదు. అసూయ, ద్వేషం, ఆశ నింపి ఓడగొట్టారని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో భూముల ధరలు పెరిగాయి. దాంతో అందరి సంపద పెరిగింది. టీఆర్ఎస్ సంపద పెరగొద్దు.. కానీ కాంగ్రెస్, బీజేపీ సంపద పెరగాలట. కేసీఆర్ దొర అని యూట్యూబ్‌లో పనికిమాలిన చెత్త మాట్లాడి తిట్టని తిట్లు- తిట్టి విషప్రచారం చేసి అధికారంలోకి వచ్చిండు. ఇవాళ అదే యూట్యూబ్ వాళ్లను గుడ్డలుడదీసి కొడుతాడట. ఆయన కాడికి వస్తే అన్ని గుర్తుకు వస్తున్నాయి. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిండు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దేశానికి చాటింది మొదట ఎన్టీఆర్.. ఆ తరువాత కేసీఆర్ అని తెలిపారు. గులాబీ జెండా లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు అని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీగా కూడా సమర్థవంతంగా నిలబడింది.. విజయవంతంగా ఉద్యమం, సమర్థవంతమైన పాలన అందించింది బీఆర్ఎస్ పార్టీ.. తమ పాలన తెలంగాణ రాష్ట్రానికి అవసరం.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తరువాత బీఆర్ఎస్ పని అయిపోయిందని మాట్లాడుతున్నారని కేటీఆర్ అన్నారు. అయితే, బీఆర్ఎస్ పార్టీకి పోయింది అధికారమే.. ప్రజల అభిమానం కాదు అని కేటీ-ఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణకు ఏనాటికైనా శత్రువే.. బీజేపీ నేతలు సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడరు.. కిషన్ రెడ్డి, బండి సంజయ్ రేవంత్ పై ఈగ వాలకుండా కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. బండెనక బండి కట్టి.. ఏప్రిల్ 27న వరంగల్ సభకు ప్రజలు కదిలి రావాలి.. అసెంబ్లీలో జగదీష్ రెడ్డి మంట్లడిందాంట్లో తప్పులేదు.. స్పీకర్ కు కులం ఆపాదించడం దురదృష్టకరం.. గడ్డం ప్రసాద్ స్పీకర్ కావాలని బీఆర్ఎస్ పోటీ కూడా పెట్టలేదు.. అసెంబ్లీనీ గాంధీభవన్ తో పోల్చిన ఎంఐఎంపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్ కు లేదు అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను, జగదీశ్ రెడ్డి పదేండ్లు మంత్రిగా పని చేశాం. ఇక్కడున్న వారిలో చాలా మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు.. ఇలా రకరకాల పదవులు వచ్చాయి. ఇవాళ బీఆర్ఎస్ పార్టీ కొట్లాడుతున్నది మన కోసం కాదు.. ప్రజల కోసం. టీ-ఆర్ఎస్ పుట్టు-క చరిత్రలో అనివార్య పరిస్థితిలో వచ్చింది. ఇవాళ కూడా బీఆర్ఎస్ అధికారం కోరుకోవడం.. తెలంగాణకు చారిత్రక అవసరం. కర్కశ కాంగ్రెస్ పాలన పీడ వదిలించుకోవాలంటే గులాబీ జెండాతోని అయితదని ప్రజలు గుర్తించారని కేటీ-ఆర్ పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక్క సూర్యాపేట గెలిచింది. పార్లమెంట్‌లో ఓడిపోయాం. చాలా మంది అన్నారు అయిపోయింది వీళ్ల పని అని. పార్టీ మూతపడుతది అని మాట్లాడారు. ఒక ఫినిక్స్ పక్షిలాగా ఆకాశాన్ని అందుకునే విధంగా అద్భుతంగా తన పోరాట పటిమతో ముందుకు సాగుతదో.. అదే విధంగా ఇవాళ కదం తొక్కి అటు- కాంగ్రెస్‌కు, ఇటు- బీజేపీకి కాళరాత్రులు చూపెడుతున్న మీ అందరికి శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నాం. మేం ఒక్క నిరసనకు పిలుపునిస్తే కేసులు పెట్టినా భయపడకుండా పోరాడుతున్న మీ అందరికీ హృదయపూర్వకంగా మనస్కారం చేస్తున్నా. మీరు గొప్ప పోరాటం చేస్తున్నారు అని కేటీఆర్ ప్రశంసల వర్షం కురిపించారు. సమావేశంలో జగదీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు
ఇన్సూరెన్స్ పథకం వర్తింప చేయాలి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్



కొత్తకోట, మార్చి 20(ప్రభాత ఉదయం) ఉదయము, రాత్రి అనక నిత్యము రోడ్డుపై హమాలి పని చేస్తున్న కార్మికులకు ప్రభుత్వం లేబర్ ఇన్సూరెన్స్ పథకాన్ని వర్తింపచేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ అన్నారు. కార్మికులు తమ జీవనం కోసం వివిధ షాపుల దగ్గర బజారు హమాలీలుగా పనిచేస్తున్నారని ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని స్థితిలో ఉంటున్నారని ప్రభుత్వం వీరికి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో కొందరు హమాలి కార్మికులు మరణించారని వారి కుటుంబాలు వీధిన పడ్డాయని ఇప్పటికైనా హమాలీ కార్మికుల స్థితిగతులను పరిశీలన చేసి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కురుమన్న, కోశాధికారి నెల్లూరు కురుమయ్య, వెంకటేష్, పెంటన్న,నరసింహులు, బాలరాజు, బాలస్వామి,రవి, వెంకటస్వామి,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి
టెన్త్ పరీక్షలు

మొదటి పేజీ తరువాయి...

ఆ బుక్‌లెట్‌లోని పేజీల్లోనే ఆన్సర్లు రాయాల్సి ఉంటుంది. అడిషనల్ కావాలంటే కూడా ఇస్తారు. పేపర్లు లీకేజీని అరికట్టేందుకు ప్రశ్నపత్రాలపై మొదటి సారిగా క్యూఆర్ కోడ్‌ను ముద్రిస్తున్నారు. అలాగే తొలిసారిగా ఒక్కో పేపర్‌పై ఒక యూనిక్ నంబర్‌ను సైతం ముద్రిస్తున్నారు. ఈ యూనిక్ నంబర్ ప్రశ్నపత్రంలోని అన్ని పేజీలపై ఉంటుంది. ఇక సైన్స్‌లో భౌతికశాస్త్రం, జీవశాస్త్రం పేపర్లకు పరీక్షలను వేర్వేరుగా రెండు రోజుల్లో నిర్వహిస్తారు. ఈ రెండు పరీక్షలను ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకే పరీక్ష జరుగుతుంది. గణితం పరీక్ష రోజున గ్రాఫ్ పేపర్ విడిగా ఇస్తారు.సీఎస్‌డీవో గదుల్లో సీసీ కెమెరాల నిఘాలోనే ప్రశ్నపత్రాల బండిట్స్ తెరుస్తారు. పరీక్షలకు సంబంధించి ఏమైనా సమస్యలు, సందేహాలుంటే 040-23230942 అనే ఫోన్ నంబరుకు ఫోన్ చేసి చెప్పాలని, అందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశామని అన్నారు.

ఛత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్లో 22 మంది
మావోల హతం

మొదటి పేజీ తరువాయి...

ముక్త్ భారత్ అభియాన్' దిశలో మరో పెద్ద విజయాన్ని సాధించారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాంకెర్‌లలో మన భద్రతా దళాలు నిర్వహించిన రెండు వేర్వేరు ఆపరేషన్లలో 22 మంది నక్సల్కెట్లు- హతమయ్యారు. 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుంది' అని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా అమిత్ షా పేర్కొన్నారు. కాగా.. ఒకే రోజు బీజాపుర్, కాంకెర్ జిల్లాల్లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ కాల్పుల్లో 22 మంది నక్సల్కెట్లు- ప్రాణాలు కోల్పోయారు. ఈ ఎదురు కాల్పుల్లో ఓ జవాను అమరుడయ్యారు. ఈ విషయాన్ని అధికారులు వెల్లడిరచారు. బీజాపుర్ - దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న గంగలూరు పరిధి అంద్రి అడవుల్లో నక్సల్స్ నక్కినట్లు- నిఘా సమాచారం వచ్చింది. దీంతో జిల్లాల నుంచి సంయుక్త బలగాలు గురువారం ఉదయం నుంచి అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య భారీ ఎదురుకాల్పులు జరిగాయి. ఈ నేపథ్యంలోనే స్పందించిన అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు.

పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

గాజా, మార్చి 20(ప్రభాత ఉదయం) ఇజ్రాయెల్, హమాస్ ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. ఇటీవల ఇజ్రాయెల్ జరిపిన భీకర దాడుల్లో 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. తాజాగా టెల్‌అవీవ్ దళాలు మరోసారి వైమానిక దాడులతో విరుచుకుపడ్డాయి. ఈ దాడుల్లో అనేకమంది మృతి చెందినట్లు తెలుస్తోంది. గురువారం ఉదయం గాజాపై ఐడీఎఫ్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో దాదాపు 70 మంది మృతి చెందినట్లు- స్థానిక అధికారులు తెలిపారు. ఇందులో ఓ మహిళతో సహా అనేక మంది చిన్నారులు ఉన్నట్లు- వెల్లడించారు. ఇక, ఇజ్రాయెల్ రక్షణమంత్రి కాట్జ్ గాజాకు తీవ్ర హెచ్చరికలు చేశారు. బందీలందరినీ తిరిగివ్వడానికి ఇదే చివరి అవకాశమని లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటు-ందని పేర్కొన్నారు. మరోవైపు.. నెట్జారిమ్ నడవాలో కొంత భూభాగాన్ని టెల్‌అవీవ్ స్వాధీనం చేసుకుంది. ఇక్కడినుంచి పాలస్తీనావాసుల కదలికలను నియంత్రించే వెసులుబాటు- దానికి దక్కింది. మంగళవారం గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది.

మాజీ సీఎం కేసీఆర్ హయంలో ముస్లింల అభివృద్ధి, సంక్షేమ ఫలాలు

ముస్లిం సోదరులకు పండ్లు తినిపిస్తున్న కార్తీక్ రెడ్డి


సులేమాన్ నగర్‌లో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న కార్తీక్ రెడ్డి

మణికొండలో జరిగిన ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కార్తీక్ రెడ్డి

బిఆర్ఎస్ యువనేత కార్తీక్ రెడ్డి ఇఫ్తార్ విందులో మతసామరస్యానికి ప్రతీక.. బీఆర్ఎస్ యువనేత పట్లోల కార్తీక్ రెడ్డి

రాజేంద్రనగర్,మార్చి20(ప్రభాత ఉదయం) మాజీ సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో తెలంగాణ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలు అభివృద్ధితో పాటు వారికి సంక్షేమ ఫలాలు అందాయని రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం బి ఆర్ ఎస్ ఇంచార్జ్ పి కార్తీక్ రెడ్డి అన్నారు. గురువారం ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో కఠోర దీక్షతో ఉపవాసాలను నిర్వహించడంలో భాగంగా ఇఫ్తార్ విందును రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని సులేమాన్ నగర్ లో ముస్లిం సోదరులు నిర్వహించారు.ఇఫ్తార్ విందులో బీఆర్ఎస్ యువనేత కార్తీక్ రెడ్డి పాల్గొని దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు పండ్లు అందజేసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పట్లోల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ... ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి,కోలన్ సుభాష్ రెడ్డి,డి.రమేష్ ముదిరాజ్,పి.రమేష్ చారి,ప్రాంతీయ అధ్యక్షులుసోహెల్, సులేమాన్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు జహీర్, రెహమాన్, దేవి దాస్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ఈటలకు శుభాకాంక్షలు తెలిపిన నీరుడు శేఖర్

బండ్లగూడ,మార్చి 20(ప్రభాత ఉదయం) మల్కాజ్ గిరి లోక్ సభ సభ్యుడు ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.బండ్లగూడ జాగిర్ మున్సిపల్ మాజీ ఉపసర్పంచ్,కార్పొరేషన్ బిజెపి సీనియర్ నాయకుడు నిరుడు శేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ఈటల రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం కట్ చేయించి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈటల నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని...ప్రజాసేవలో తరించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు.

రక్తదానం చేసిన మహిళా మోర్చా నాయకురాలు

బుద్వేల్, మార్చి20(ప్రభాత ఉదయం): బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ జన్మదినం సందర్భంగా షామీర్ పేట్ లో జరిగిన రక్తదాన శిభిరంలో రాజేంద్రనగర్ సర్కిల్ కు చెందిన బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు కె. ఉమా మహేశ్వరీరెడ్డి పాల్గొని రక్తదానం చేశారు. ప్రతి ఒక్కరు రక్త దానం చేయాలన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు.

తగులబడి పోయిన క్వాలిస్ కారు

ప్రమాదవశాత్తు మంటలంటుకుని తగులబడిపోయిన క్వాలీస్ వాహనం

బుద్వేల్, మార్చి20(ప్రభాత ఉదయం) : బుధవారం రాత్రి 11:23 నిమిషాలకు పీవీ నర్సిహ్మరావు ఎక్స్ ప్రెస్ వే పిల్లర్ నెంబర్ 151 పైన ఓ క్వాలీస్ వాహనం ప్రమాదవశాత్తు మంటలు అంటుకుని తగులబడిపోయింది. డ్రైవర్ మక్కా కాలనీ కి చెందిన మహ్మద్ అబ్దుల్ ఇషామ్ ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించడంతో వెంటనే రాజేంద్రనగర్ ఫైర్ స్టేషన్ సిబ్బంది ఫైరింజన్ తో సంఘటన స్థలానికి చేరుకుని క్వాలీస్ కు అంటుకున్న మంటలను ఆర్పివేశాయి. ఆరాంఘర్ నుంచి మెహిదీపట్నం వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కింద పడి బీజేపీ నాయకుడు మృతి

కోరని శివ కుమార్

బుద్వేల్, మార్చి20(ప్రభాత ఉదయం): బీజేపీ రాజేంద్రనగర్ డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కోరని శివకుమార్ (38) గురువారం ఉదయం ఇంట్లోని బాత్రూం లో కాలు జారీ క్రింద పడి స్పృహకోల్పోయాడు. చికిత్స నిమిత్తం అతన్ని ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు దృవీకరించారు. శివకుమార్ మరణవార్త గురించి తెలుసుకున్న బీజేపీ నాయకులు బుద్వేల్ లోని ఆయన నివాసానికి చేరుకుని నివాళు లర్పించారు. ఆయన అంత్య క్రియలు శుక్రవారం ఉదయం 11 గంటలకు బుద్వేల్ స్మశానవాటికలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

నేటి నుంచి 10వ తరగతి పరీక్షలు

శివరాంపల్లి లోని పరీక్షా కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించిన రంగారెడ్డి జిల్లా డీఈఓ పి.సుశీంద్రరావు

రాజేంద్రనగర్ మండలంలో పరీక్షలు రాయనున్న 5,004 మంది విద్యార్థులు

శివరాం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షల ఏర్పాట్లను పరిశీలించిన రంగారెడ్డి జిల్లా డీ ఈ ఓ పి సుశీంద్ర రావు

విద్యార్థులతో కలసి మధ్యాన్న భోజనం చేస్తున్న డీఈఓ సుశీంద్ర రావు

బుద్వేల్, మార్చి20(ప్రభాత ఉదయం): ఈ నెల 21వ తేదీ నుంచి జరుగనున్న 10వ తరగతి పరీక్షల సందర్భంగా గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రంలో రంగారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి పి.సుశీంద్రరావు ఏర్పాట్లను పరిశీలించారు. శుక్రవారం నుంచి జరిగే 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేసవి దృష్యా ప్రతి గదిలో మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతి గదిలో ఫ్యాన్లు తిరిగేటట్లు చూడాలన్నారు. ఫర్నిచర్ ఉండేవిధంగా చూడాలని, లైటింగ్ వ్యవస్థ బాగుండాలని కోరారు.

విద్యార్థులతో కలసి మద్యాహ్న భోజనం చేసిన డీఈఓ సుశీంద్రరావు :

శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షల ఏర్పాట్లను పరిశీలిం చడానికి వచ్చిన డీఈఓ పి.సుశీంద్రరావు పక్కనే ఉన్న కేంద్ర ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు వడ్డిస్తున్న మద్యాహ్న భోజనం ఎలా ఉందని ఆరా తీశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలసి ఆయన భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కిషన్ నాయక్, రాజేంద్రనగర్ జోనల్ సెక్రటరీ గుగ్యానాయక్, సుదర్శన్, జంగయ్య, నర్సింహ్మ చారి, వెంకటయ్య, శ్రీనివాస్లు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న బీఆర్ఎస్ నేత పట్లోళ్ల కార్తీకరెడ్డి

ఉప్పర్ పల్లి 182 పిల్లర్ వద్ద జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పి. కార్తీక్ రెడ్డి

బుద్వేల్, మార్చి20(ప్రభాత ఉదయం) : ముస్లిం సోదరులకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని, ఈ మాసంలో 30 రోజుల పాటు కఠోర ఉపవాసాలు ఉండి వారు ప్రార్థనలు చేయడం వారి కి అల్లా పై ఉన్న భక్తికి నిదర్శనం అని బీఆర్ఎస్ రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జీ పట్లోళ్ల కార్తీకరెడ్డి అన్నారు. ఉప్పర్ పల్లి పిల్లర్ నెంబర్ 182 వద్ద షేర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నిర్వహించిన ఇఫ్తార్ విందులో అయన బీఆర్ఎస్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి, పోరెడ్డి ధర్మారెడ్డిలతో కలసి పాల్గొన్నారు. రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మా కుటుంబానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రాంతంలో ఉన్న ముస్లీం సోదరులతో స్నేహం ఎక్కువగా ఉందన్నారు. రంజాన్ మాసంలో ఉపవాసం ఉండి ప్రార్థనలు చేసే ముస్లిం సోదరులకు అంతా మేలు జరుగాలని ప్రార్థిస్తున్నానన్నారు. కార్యక్రమంలో మహ్మద్ సోహెల్ ఖాన్, షేర్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మగిరిలో అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన

శంషాబాద్, మార్చ్ 20(ప్రభాత ఉదయం) శంషాబాద్ పట్టణంలోని శ్రీ ధర్మగిరి సాయిబాబా ఆలయంలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శంషాబాద్ మామిడిపల్లి మార్గంలో ఉన్న ప్రముఖ దేవాలయం శ్రీ ధర్మగిరి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షురాలు ధరణి మాత. ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు శివసాయి దత్తు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గురువారం మధ్యాహ్నం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులకు అన్నదాన వితరణ చేశారు. సాయిబాబా దర్శనం కోసం మామిడిపల్లి సిఆర్పిఎఫ్ క్వార్టర్స్. జల్లపల్లి. కాటేదాన్ శంషాబాద్ పోచమ్మ గడ్డ. పెద్ద షాపూర్. నరుకుడ. షాద్నగర్ తదితర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు . అన్ని దానాల్లోకి అన్నదానం ఎంతో గొప్పదని అన్నదాన కార్యక్రమానికి అందరూ సహకరించాలని శివ సాయి దత్తు కోరారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి అన్నదానాన్ని స్వీకరిస్తున్న భక్తులకు ఆయన ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

బీజేపీ రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజూపాల్ గౌడ్‌కు సన్మానం

బుద్వేల్, మార్చి 20(ప్రభాత ఉదయం): బీజేపీ రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షునిగా నియమితులైన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను గురువారం ఊట్ పల్లి లోని ఆయన నివాసంలో కలసిన రాజేంద్రనగర్ సర్కిల్ బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజ్ భూపాల్ గౌడ్ ను కలసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో బీజేపీ నాయకులు ఎన్.మల్లారెడ్డి, పి.మల్లేశ్ యాదవ్, జోగి రవి, డి.సత్యనారాయణ ముదిరాజ్, బొక్క బాల్ రెడ్డి, షాబాద విజయ్ కుమార్ 1, ఎన్.జగన్, కాకులారం క్రిష్ణ, నల్లింగ్ రమేశ్, కె.కిరణాచారి, శంకర్, అనిల్ లు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లను 42శాతం పెంచుతు అసెంబ్లీలో తీర్మాణం చేయడాన్ని హర్షిస్తు గురువారం రాజేంద్రనగర్ లో బీసీ సంఘాల నాయకులు మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలతో పాటు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. రాజేం ద్రనగర్ లో ర్యాలీలు నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుడి మల్కాపూర్ పూలమార్కెట్ చైర్మన్ తలారి మల్లేశ్, సభ్యుడు బండారి శంకర్, బీసీ సంఘాల నాయకులు వేముల రామక్రిష్ణ, కె.క్రిష్ణమాచారి, కె.యాదయ్య ముదిరాజ్, కె.రఘుగౌడ్, డి.సత్యనారాయణ మ దిరాజ్, కరణం రఘు ముదిరాజ్, అడికె అర్జున్, పుంజాల శ్రీనివాస్, కొండల్, గణేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

- బుద్వేల్, ప్రభాత ఉదయం

ఎస్సీ రిజర్వేషన్లను ఏబీసీ లుగా వర్గీకరిస్తు అసెంబ్లీ లో చట్టం చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తు రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద క్రిష్ణమాదిగ, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వనం నర్సింహ్మ మాదిగ, క్యాసారం శంకర్ రావు మాదిగ, పోతురాజు యాదయ్య మాదిగ, గోల్కొండ రాజు, ఎడ్లకాడి సూర్యం తదితరులు పాల్గొన్నారు.

- బుద్వేల్, ప్రభాత ఉదయం

బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్‌ను ఆయన నివాసంలో కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి.

- బుద్వేల్, ప్రభాత ఉదయం:

ఘనంగా ఈటల రాజేందర్
జన్మదిన వేడుకలు
శుభాకాంక్షలు తెలిపిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

కూకట్‌పల్లి, మార్చి 20 (ప్రభాత ఉదయం) మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలు షామీర్పేట్ లోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ జన్మ దిన వేడుకలకు కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ రాజేందర్ ని కలిసి పుష్పగుచ్చం ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పుట్టినరోజు వేడుకలలో కూకట్‌పల్లి జనసేన పార్టీ నాయకులు ఎన్.నాగేంద్ర, కొల్లా. శంకర్, వేముల.మహేష్, కలిగినీడి.ప్రసాద్, అడబాల.షణ్ముఖ, సురేంద్రనాథ్, సిద్ధినేని శివ, బి.ఎన్.మల్లికార్జున, పులగం.సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

ప్రజల ఆకాంక్ష నెరవేరే విధంగా
రాష్ట్ర బడ్జెట్
ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

కొత్తకోట, మార్చి 20(ప్రభాత ఉదయం) తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరే విధంగా రాష్ట్ర బడ్జెట్ ఉందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం కొత్తకోట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని జయశంకర్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి55, షాదీ ముబారక్5, మొత్తం 60,చెక్కులను పంపిణీ కి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈరోజు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్లో విద్య, వైద్యానికి 40,000 కోట్లు కేటాయించడం జరిగిందని ఇచ్చిన ఆరోగ్యారెంటీ పథకాలకు అమలు అయ్యే విధంగా 56,వేల కోట్లు, అలాగే వ్యవసాయానికి పెద్దపీట వేస్తూ 30,వేల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని అన్నిటికీ కలిపి 3లక్షల,4వేల కోట్లు బడ్జెట్టు కేటాయించడం జరిగిందని చెప్పారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు నడుపుతున్నటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ఇతర మంత్రివర్గానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా బడ్జెట్టు కేటాయించడం జరిగిందని దేవరకద్ర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పదంలో నడిపిస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మదనపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీచుపల్లి యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బోయేజ్, కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీను, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, డాక్టర్ పి జె బాబు, మిషేక్, సుభాష్, నవీన్, సంద వెంకటేష్, అమ్మపల్లి బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ పండుగను ముస్లిం సోదరులు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి
మాజీమంత్రి సర్వే సత్యనారాయణ

కూకట్‌పల్లి, మార్చి 20 (ప్రభాత ఉదయం) ముస్లిం సోదరులు రంజాన్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ లో గురువారం మొయిజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, పీఏసీ చైర్మన్ ఆర్కెపూడి గాంధీ ఎమ్మెల్యే, ఎక్స్ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావు, కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి సంజీవరావు, సాదు ప్రతాపరెడ్డి, కర్మపెంటన్న, జున్ను భాష, అక్బర్, నజీర్, రహేమ్మన్, కొమ్ము బాబు, రాజా ముదిరాజ్, కృష్ణారెడ్డి, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి20(ప్రభాత ఉదయం)ఇంటర్మీడియట్ పరీక్షలు గురువారంతో ప్రశాంతంగా ముగిశాయి. జిల్లాలోని 14 కేంద్రాల్లో ఈ నెల 5 నుంచి పరీక్షలు జరిగాయి. గురువారం ద్వితీయ సంవత్సరం పరీక్షలకు గాను మొత్తం 3,577 మంది విద్యార్థులకు గానూ 3,458 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 117 మంది పరీక్షలకు గైర్హాజరైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి హృదయరాజ్ తెలిపారు. గద్వాలలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్, జ్ఞానప్రభ, వాగ్దేవి, కొట్టం జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి తనిఖీలు నిర్వహించారు. గురువారం పరీక్షలు పూర్తికావడంతో విద్యార్థులు కేంద్రాల నుంచి ఉత్సాహంతో బయటకు వచ్చారు. తోటి స్నేహితులను కలుసుకున్నారు. రెండేళ్లు కలిసి చదువుకున్న స్నేహితులు దూరమవుతుండడంతో కొంతమంది నిట్టూర్పు చెందారు.

అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అనే
మూడు అంశాలు మా నినాదం
ప్రజా ప్రభుత్వం బడ్జెట్‌లో పేదల సంక్షేమానికి పెద్దపీట
టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి, మార్చి 20 (ప్రభాత ఉదయం) ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 2025 – 2026 ప్రజారంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కని, సహచర మంత్రివర్గ మండలిని అభినందిస్తూ గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, రవళి రెడ్డి పాల్గొన్నారు. అసెంబ్లీ లో ప్రవేశ పెట్టిన వార్షిక బడ్జెట్ రూ.3,04,965 కోట్లతో రాష్ట్రాభివృద్ధి, పేదల సంక్షేమాన్ని సమన్వయం చేసుకుని రూపొందించిన బడ్జెట్ గా ఉన్నదని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంకు రూ.1,143 కోట్లు కేటాయించగా, గ్యాస్ సిలీండర్ రాయితీకి రూ.723 కోట్లు కేటాయించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంకు రూ.600 కోట్లు, విద్యుత్ రాయితీకి రూ. 11,500 కోట్లు, రాజీవ్ యువ వికాసం పథకంకు రూ. 6వేల కోట్లును బడ్జెట్లో కేటాయింపులు చేశారన్నారు. రూ.2 లక్షలలోపు రైతురుణాలు మాఫీ చేశామని, 25.35 లక్షల మంది రైతులకు 20,616 కోట్లు మాఫీ జరిగిందన్నారు. వ్యవసాయ చరిత్రలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం గొప్ప మైలు రాయిగా నిలిచిందన్నారు. విద్య, వైద్యం సంక్షేమానికి అధిక నిధులు కేటాయించి ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని అన్నారు. ఎస్సీ సంక్షేమం కోసం రూ.40,232 కోట్లు, ఎస్టీ సంక్షేమం కోసం రూ.17,169 కోట్లు, బీసీ సంక్షేమం కోసం రూ.11,405కోట్లు, మైనారిటీ సంక్షేమం కోసం రూ.3,591 కోట్లు దాదాపు 72,397 కోట్లు కేటయించడం హర్షణీయమన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, పశు సంవర్ధక ప్రాముఖ్యత కల్పించారన్నారు. సబ్బండ వర్గాలకు అండగా ప్రజాప్రభుత్వం ఉంటుందని మరోసారి రుజువుఅయ్యిందని అన్నారు. మహిళా, శిశు సంక్షేమం కోసం రూ.2,862 కోట్లు కేటాయించడం జరిగిందని, పేదల దీర్ఘకాలిక, శాశ్వత ప్రయోజనాలు లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేసినట్టు అన్నారు. గత ప్రభుత్వం మహిళా సంక్షేమానికి వివక్ష చూపితే ఈ ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి, వారి ఆర్థికాభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించడం సంతోషదాయకం అన్నారు. కేటీఆర్, హరీష్ అవాకులు చెవాకులు ప్రజలు గమనిస్తున్నారన్నారు అని అన్నారు.

గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ పార్టీ ప్రసంగం అన్నారు. గవర్నర్ ప్రసంగం ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ లైన్ లోనే మాట్లాడతారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి మీరు మంత్రిగా ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ పలుకులే గవర్నర్ పలుకుతారాని చిన్న విచక్షణ జ్ఞానం లేకుండా పోయిందన్నారు. మీరు చేసిన దరిద్రపు పాలనలో చేసిన అప్పులకే 15 నెలల్లోనే 90 వేల కోట్లు పోయిందన్నారు. మీ హయాంలో ఏ వర్గంకు న్యాయం చేసారు, అన్ని వర్గాలను మోసం చేసారని అన్నారు, అనేక పాఠశాలలు మూసి వేశారు, విద్యార్థులను మోసం చేసారు, విద్య రంగాన్ని భ్రష్టు పట్టించారు. ప్రజా ప్రభుత్వంలో 58 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం 11 వేల కోట్లతో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగం భృతి, ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా ఐదు సంవత్సరాలు నట్టేటా ముంచారు. నిరుద్యోగులు ఇప్పుడు ప్రజాప్రభుత్వంలో పండుగ చేసుకుంటున్నారని, దాదాపు 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. నిరుద్యోగులు న్యాయం చేకూర్చే విధంగా ప్రతి నోటిఫికేషన్ ను పకడ్బందీగా, ప్రణళికబద్ధంగా ఉద్యోగాలు కల్పిస్తున్నాము అన్నారు. ఈ బడ్జెట్ లో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన ఆరు గ్యారంటీలకు పెద్దపీట వేశారన్నారు. అబద్ధపు విమర్శలను తిప్పి కొడుతూ వాస్తవాలను ప్రజలకు తెలియజేయడం మా బాధ్యత. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అనే మూడు అంశాలు మా నినాదం అని అన్నారు. తెలంగాణ రైజింగ్ 2050 అనే ప్రణాళికతో సీఎం పాలనను ముందుకు నడిపిస్తున్నారు. నేడు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పరిణామం 200 బిలియన్ డాలర్లు. రాబోయే ఐదేళ్లలో ఐదు రెట్లు అభివృద్ధి చేసి 1000 బిలియన్ డాలర్లు ఉండేలా కార్యాచరణ ఉంటుందన్నారు.

సీసీ రోడ్డు పనులకు భూమి పూజా చేసిన ధరూర్ మండల
మాజీ జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి20(ప్రభాత ఉదయం) ధరూర్ మండలం పెద్దపాడు గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణ పనులకు గురువారం ధరూర్ మాజీ జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర రెడ్డి భూమి పుజా చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు పోతుందని, ప్రతి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందుబాటులో తీసుక వచ్చి అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి , పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు ఉన్నారు.

ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో అర్హులైన ప్రతి ఒక్కరికి
డబల్ బెడ్ రూమ్ కట్టిస్తానని చెప్పింది మీరు కాదా?

నియోజకవర్గ ప్రజలకు 100 పడకల ఆసుపత్రి కట్టిస్తానాన్ని మోసం చేసింది మీరు కాదా?
మోసపూరితమైన వాగ్దానాలతో గెలిచి అమాయక ప్రజలను మోసం చేసింది చాలదా?
కూకట్ పల్లి కాంగ్రెస్ ఏ బ్లాకు ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి సూటి ప్రశ్న

కూకట్‌పల్లి, మార్చి 20 (ప్రభాత ఉదయం) ఎన్నికల సమయంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తానని చెప్పి మోసం చేసింది మీరు కాదా? వంద పడకల ఆసుపత్రి కట్టిస్తానని చెప్పి మోసం చేసింది మీరు కాదా? ప్రభుత్వ జూనియర్ కాలేజీ నిర్మిస్తానని చెప్పి నమ్మించి మోసం చేసింది నీవు కాదా? మూతబడిన ఐడిపిఎల్ ఫ్యాక్టరీలోకి దౌర్జన్యంగా వెళ్లి గుడిసెలు వేసుకుందామని చెప్పి నమ్మించి మోసం చేసింది మీరు కాదా? అమాయక ప్రజలు నీవు చెప్పిన మోసపూరితమైన మాటలు నమ్మి, ఓట్లేసి నిన్ను గెలిపించారు, ఇప్పుడు మోసపోయారు. నీ మాటలు నమ్మే కదా ఓట్లు వేసి మిమ్మల్ని బలంగా గెలిపించారు. ఇప్పుడు వీళ్లందరి పరిస్థితి ఏంది..? వీళ్ళందర్నీ నువ్వు మోసగించినట్లే కదా...!? ఇన్ని మోసాలకు పాల్పడిన నిన్ను మోసగాడు మాధవరం కృష్ణారావు అని ఎందుకు పిలవరాదు? అంటూ కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పై తీవ్రంగా ఆగ్రహించారు. గురువారం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నీవు పట్టుమని ఒక గంట సేపు నీ కార్యాలయంలో కూర్చున్నావా? అటు పేద ప్రజలు నివసించే మురికివాడల ప్రాంతాల్లోకి వెళ్లి పట్టమని ఒక గంట పాటు వారి సమస్యలు తెలుసుకున్నావా? అని ఎద్దేవా చేశారు. గత కొన్ని ఏళ్ల క్రితం మాజీ కౌన్సిలర్ గా ఉన్నప్పుడు నీ ఆర్థిక స్థితిగతుల స్థాయి ఏమిటి? ప్రస్తుతం ఇప్పుడు మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచిన నీ ఆర్థిక స్థితిగతుల స్థాయి ఏమిటో..! ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ అధికారులకు, ఈడి అధికారులకు మాత్రమే తెలుసునని అన్నారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక కార్యకర్తలు, నియోజకవర్గం కార్యకర్తలకు నిత్యం అందుబాటులో అంటూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలు ఎవరొచ్చినా వారందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, ఆదరిస్తూ ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని అన్నారు. ప్రతిరోజు ఉదయం ఒక అర్ధగంట ఉంటే చాలు, ఆ తర్వాత నువ్వు ఎక్కడ వెళ్తావో, ఏం చేస్తావో ఎవరికీ తెలియదు, కేవలం నీకు, నీ అనుచరులకు మాత్రమే తెలుసు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, కూకట్ పల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మల్లిగారి లక్ష్మయ్య, కూకట్ పల్లి నియోజకవర్గం ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ మధుమోహన్, గజానంద్, జెల్లా శివా, తదితరులు పాల్గొన్నారు.

దేశ ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఒకే తల్లి బిడ్డలుగా గౌరవిస్తుంది
రాష్ట్ర పి.సి.సి.అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్,మార్చి 20(ప్రభాత ఉదయం) కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలను ఒకే తల్లికి జన్మించిన బిడ్డలుగా గౌరవిస్తుందని రాష్ట్ర పి.సి.సి.అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.వారాసిగూడలో బుధవారం సాయంకాలం సీనియర్ కాంగ్రెస్ లీడర్ స్వర్గీయ జాహంగీర్ గృహంలో భారీ ఇఫ్తార్ పార్టీ ఏర్పాటు చేశారు.పార్టీలో ముఖ్య అతిథిగా రాష్ట్ర పి.సి.సి.అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజ్యాంగం ప్రసాదించిన అన్ని హక్కులు ఈ దేశ ప్రజలందరికి దక్కాలని కాంగ్రెస్ కృషి చేస్తోందని,మతం ఆధ్యాత్మిక,భక్తి, విశ్వాసంకి సంబందించిన పవిత్ర భావన,అంతేగాని రాజకీయం,ఓట్లు సాధించే సాధన కాదని అన్నారు. పవిత్ర రంజాన్ ఉపవాసాల మాసంలో ముస్లిం సోదరులు,సోదరీమణులు భక్తి శ్రద్ధలతో ఉపవాసాలు చేస్తూ నమాజులు నిర్వహిస్తారని తెలిపారు.వీరి ఆరాధనల్లో సమాజం,దేశ సుఖశాంతుల కోసం ప్రార్థిస్తారని,రంజాన్ సందేశం ఇదేనని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ మహ్మద్ జహంగీర్ పుత్రులు మహ్మద్ అజ్గర్ నిర్వహించిన ఇఫ్తార్ కార్యక్రమంలో ఖైరతాబాద్ డి.సి.సి.అధ్యక్షులు రోహిత్ రెడ్డి,యం.సాయి కుమార్,జాతీయ స్థాయి జర్నలిస్ట్ అబ్దుల్ బషీర్ తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఎంపైర్ ప్యాలెస్‌లో
ఘనంగా ఇఫ్తార్ విందు
పాల్గొన్న బహదూర్‌పురా ఎమ్మెల్యే మొహమ్మద్ ముబీన్

రాజేంద్రనగర్, 20(ప్రభాత ఉదయం) ఇ తెహాద్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పవిత్రమైన రంజాన్ పండుగ పురస్కరించుకొని ఎంపైర్ ప్యాలెస్ లో దావత్ ఏ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బహదూర్ పురా శాసన సభ్యులు మొహమ్మద్ ముబీన్,మాజీ శాసన సభ్యులు సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రి,తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ లిమిటెడ్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ అలీ ఫారుకీలు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఇతెహద్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ అలీఖాన్(షాకీర్),ఉపాధ్యక్షులు సయ్యద్ ఖరీముద్దీన్,ప్రధాన కార్యదర్శి సిహెచ్ నందీశ్వర్,వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ హుస్సేన్,విద్యుత్ అధికారులు,కాంట్రాక్టర్లు,ఓ అండ్ ఎం కార్మికులు,ఆర్టిసన్ కార్మికులు,స్పాట్ బిల్లర్స్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608